
శ్రీ సుహానా పిక్చర్సు వారి
మమకారం
ఆదుర్తి సుబ్బారావు
ఘంటసాల
నిర్మాత. K. అచ్యుతవర్ధన్ రావు
వాణీ రిలీజ్

మమకారం

—: కథాసంగ్రహం :—

అతడొక్క లక్షాధికారి. పేరు వెంకటాచలం. ఆ ఊళ్లో అతని మాట కెదురులేదు. ఊళ్లో బాగా సాగే ప్రతి వ్యాపారమూ అతడిదే. అతడు నిలబెట్టిన పూచికపుల్ల ఆ ఊరి మునిసిపాలిటీకి ఛైర్మన్. అయినా అతడి దృష్టిలో ఈ సిరిసంపదలు, గౌరవ ప్రతిష్ఠలు ఒక ఎత్తు; ఏకైక పుత్రిక సరళ ఒక ఎత్తు. పసితనంలోనే తల్లిని పోగొట్టుకున్న ఆ బిడ్డను తనే తల్లిగా, దాదిగా, ఎంతో మమకారంతో పెంచుకున్నాడు. ఒక్క క్షణం కుమార్తెను విడిచి వుండలేడు. అసలెందుకు! ప్రొద్దునలేస్తే కుమార్తె ముఖం చూస్తేనేగాని కళ్లు తెరవడు - ఇదీ ఆ లక్షాధికారి లక్షణం.

అదే ఊళ్లో మరో కుటుంబికుడు - పేరు 'పకోడీల సీతాపతి'. మునిసిపల్ ఆఫీసులో గుమాస్తా. భార్య, ఏకైక పుత్రుడు ఆనంద్, తల్లిదండ్రీ లేని పిచ్చి మేనకోడలు 'భాను' - ఇదీ అతడి సంసారం.

నానా అవస్థలూపడి కొడుకును ప్లీడరీ చదివించాడు. మేనకోడల్ని పెళ్లిచేసుకుని కళ్లెదుట కాపురం చేస్తాడుగదా అని తల్లి; ప్రాక్టీసుపెట్టి లక్షలకు లక్షలు గడిస్తాడుగదా అని తండ్రీ, గంపెడాశతో ఎదురుచూచారు. కాని ఆనంద్ ఈ రెండూ చేయకుండా, రాజకీయాల్లో దిగాడు దీనజనోద్ధరణకు కంకణం కట్టుకున్నాడు - ఇదీ ఆ ఆదర్శ యువకుని లక్ష్యం.

ఆ లక్షాధికారి లక్షణానికీ, ఈ ఆదర్శ యువకుని లక్ష్యానికీ మునిసిపల్ ఎన్నికలతో ఘర్షణ ప్రారంభమైంది. తనకడ్డంగా ఉన్న

ఆనంద్‌ని తొలగించడానికి వెంకటాచలం ఎన్నో ఎత్తులు వేశాడు. కాని ప్రయోజనం లేకపోయింది.

ఈలోగా, వెంకటాచలం తల్లి ప్రమేయంతో పురోహితుడు దక్షిణామూర్తి, సరళ పెళ్ళికోసం ఓ స్వయంవరం ఏర్పాటు చేస్తాడు. స్వయంవరంలో స్వయంగా కారుతోల్తూ కారు ప్రమాదానికి లోనవుతుంది సరళ. ఫలితంగా ఆమె కాళ్లు పడిపోతై. పెళ్ళై గర్భం ధరిస్తే కాళ్లు రావచ్చేమో! అన్న డాక్టర్ సూచనప్రకారం కుమార్తె పెళ్ళికోసం వెంకటాచలం ఎంతగానో ప్రయత్నిస్తాడు. కాని కుంటిపిల్లను చేసుకోడానికెవరూ ఒప్పుకోరు. చివరకు, తానెవరిపై కక్ష సాధించాలని ప్రయత్నిస్తున్నాడో, ఆ ఆనంద్ కాళ్లే కడిగి కన్యాదానం చేయవలసి వస్తుంది. సరళకు కాళ్లు రాకపోతే, ఆనంద్ రెండో పెళ్ళి చేసుకోవచ్చనే షరతుతో వియ్యంకుడు సీతాపతికో రహస్య ఒప్పందం వ్రాసిఇచ్చి, వివాహం జరిపిస్తాడు వెంకటాచలం.

వివాహమైన దగ్గర్నుంచీ, ఆనంద్ భార్యనెంతో ప్రేమగా చూచుకుంటాడు. వారి ప్రేమ ఫలించి, సరళ గర్భం ధరిస్తుంది. ప్రసవమవుతుంది, కాని కాలు రాదు.

ఒప్పందం ప్రకారం, ఆనంద్‌కు రెండో పెళ్ళి ప్రయత్నం చేస్తుంటాడు సీతాపతి. ఈ విషయం తెలిసి, వెంకటాచలం అల్లుడి మీద పగపడతాడు.

ఆనంద్ రెండో పెళ్ళి చేసుకుంటాడా? వెంకటాచలం పగ సాధిస్తాడా? సరళ కాళ్లువస్తాయా? రహస్య ఒప్పందం ఏమైంది? కుమార్తెపై వెంకటాచలం మమకారానికి ఫలితమేమిటి?

సకుటుంబంగా చూచి తెలుసుకోండి!

★ పా ట లు ★

పాట 1 పాడినవారు : రామవులు, కె. రాణి & కోరస్

పురు : రైతుపార్టీకి – జై
స్త్రీ : కారుపార్టీకి – జై
పురు : కాకాలు పట్టలేము – గ్యాసేది కొట్టలేము
కష్టపడే జీవులకు
ఈ నాగలియే తల్లియని – తెలుసుకోండి
కోరస్ : ఓటు వేయండి – అందరు కలసి వేయండి
అయ్యా - నాగలున్న పెట్టెలలో – ఓటు వేయండి
ఆ కారుగుర్తు పెట్టెలను – చోటు చేయండి
స్త్రీ : లంచాలు తీసుకోదు – లాభాలను పొందబోదు
ఘాటుగ పోరాడుచు– మీ హక్కులన్ని సాధించి తీరునండి
కోరస్ : మన హక్కులన్ని సాధించి తీరునండి
ఓటు వేయండి – స్వేటుగ ఆలోచించి
అమ్మా – కారుగుర్తు పెట్టెలలో ఓటు వేయండి
ఆ నాగలున్న పెట్టెలలో మట్టి నింపండి
పురు : ఏంచమ్మోయ్ – పేదలకు బ్రతుకుబాట చూపుతాం
ఈ కార్మికుల కాధారం కల్పిస్తాం
మరే కారు బండి లేకుండనె – ఊరూరు తిరుగుతాం
కార్యాలలో విజయాన్ని చాటుతాం
కోరస్ : విజయాన్ని చాటుతాం
ఓటు వేయండి, అందరు కలసి వేయండి
అయ్యా – నాగలున్న పెట్టెలలో ఓటు వేయండి

ఆ కారుగుర్తు పెట్టెలను ఓటు చేయండి

స్త్రీ : ఇంటింటికి నీటిపంపు లేయిస్తాం
పల్లె పట్నాలనే భేదాలను తొలగిస్తాం

పురు : అదే లేదు

స్త్రీ : మీ కనులముందె మురిసిపోయే – స్వర్గాన్ని చూపుచును
అంతటను విజయభేరి మ్రోగిస్తాం
ఓటు వేయండి, స్వీటుగ ఆలోచించి
అమ్మా – కారుగుర్తు పెట్టెలలో ఓటు వేయండి
ఆ నాగలున్న పెట్టెలలో మట్టి నింపండి
ఎద్దుబండి కారుస్పీడు నెదురుకోదు
ముద్దుఅబ్బాయి కౌన్సిలరు కాలేడు

కోరస్ : ముద్దుఅబ్బాయి కౌన్సిలరు కాలేడు

పురు : న్యాయం కూర్చెడి నాగలిపార్టీకి – జై జై జై

స్త్రీ : కలతలు మాపే కారుపార్టీకి – జై జై జై

పురు : ముద్దుముఖాలు వాడిపోవాలి – జై జై జై

స్త్రీ : మీ ప్రచారాలు బంద్ కావాలి – జై జై జై

పురు : అయ్యో
అన్నంపెట్టి ఆదరించెడి రైతుపార్టీకి – జై జై జై
వూళ్లు దోచుకుని వుయ్యాలలూగే కారుపార్టీకి – ఛ ఛ ఛ

స్త్రీ : అయ్యో, వాళ్లనేవన్నీ అబద్ధాలండీ

పురు : రైతుపార్టీకి – జై జై జై

స్త్రీ : కారుపార్టీకి ... ...

పాట 2 పాడినవారు : జిక్కి, కృష్ణవేణి, జానకి & కోరస్

మదిలో మెదిలె పెండ్లికొడుకు నెన్నుకో
వలచి పెండ్లాడి మోజులన్ని తీర్చుకో - చెలియా ॥మదిలో॥
స్నో పౌడరు పూసి - న్యూ సూటు బూటు వేసి
సీమదొరలాగ కళ్లజోడు వేసుకుని
డైలీ కాలేజి గ్రౌండుచేరి - ఉమన్స్
కాలేజి గ్రౌండుచేరి - గోలచేయునట్టి
ఈ చదువని మొద్దు బుద్ధిలేని ఎద్దు
వలపించి మురిపించగ సోలిపోయానే
మొహం ఓవర్‌లోడు అయిపోవగ వంగిపోయానే
కాంతలను వెంటాడుట పైత్యము
అప్పుడే కల్యాణము జరిపించుట వైద్యము
బలే బలే
అందమైన ఆడదాని ఆశ విడువవోయ్
నోరుమూనుకుని వెంటనే వూరికి పోవోయ్
వూరుపోయి చేరు - పో
పట్టభద్రుడై వచ్చాడిదిగో
స్వాగత మివ్వమ్మా - ఆర్ట్సులో ॥పట్టు॥
స్కూటర్ బ్యాక్ సీటులో
ఎక్కించుకుని తిప్పుచు వస్తాడు
నీ ఫోటోను చూసీ చూసీ మురిసిపోయారు
రేయింబవలు నిద్దురలేక మిందేనిల్చారు.

పాట 3 పాడినవారు : పి. సుశీల

సాకీ : వీచిన తుఫానులో
వీడె నెత్తావి సుమబాల
నోచిన నోములన్నీ
ఈ విధి ఫలించెను
అంకురించిన ఆశలన్నీ
ప్రేమమూర్తిని పొందెను
యోచనలు చేసినచో
లాభమేమి కె మనసా

ఘల్లున గజ్జెల గంతులువేసే – కన్నియ ఆటలు సుందరమే
సుందరి హృదయం పొందిన యువకుని – జీవితమంతానందనమే॥

వసంతమంతా నా సొత్తూ
వలపు తేనెల వొలికిస్తూ
కిలకిలలాడే చిలుకలతో
ఇక సరసాలాడుచు మురిపిస్తూ ॥ఘల్లున॥
కన్నుల మోహం వొలికించీ
గల గల గాజులు కదిపించీ
హంసల పోకడ చూపించే
పలుతియ్యని మాటల కవ్వించే ॥ఘల్లున॥

పాట 4 పాడినవారు : ఘంటసాల, సుశీల

పురు : మధురం మధురం మన ప్రణయం
మదిలో రేగెను మృదుభావం

స్త్రీ : మరువగజాలని ఈ సమయం
పురు : ఈ ప్రకృతియంతయు ప్రేమమయం ॥మధురం॥
కోరికలూరెను సుకుమారీ
నీ కోపము అంతయు ఏమాయె
స్త్రీ : కోమల హృదయుని మమతలచే
కోపము నాలో లోపించె
పురు : అదే అనురాగంబై వలపించె ॥మధురం॥
నీ మధురాధరం పూబాలా
నా జీవన పావనసారమయె
స్త్రీ : పావనమిక నా జీవితమే – నీ పదపూజల నియమముచే
పురు : నా ఆశయమంతా సఫలమయె
స్త్రీ : చల్లని వెన్నెల కురిసినదోయ్
పురు : ఉల్లము ఝల్లని విరిసినదీ
ఇద్దరు : హృదయా లొకటై పలికెన హెూ
మన కోర్కెలుమీదికి దుమికెన హెూ ॥మధురం॥

పాట 5 పాడినవారు : పిఠాపురం, జిక్కి

పురు : కన్నుల కలవరం కంటినే చిన్నారీ
కారణం ఏమిటో తెలుపవే వన్నెల సుకుమారీ
నా మోజైన మోహినీ పోజులింక చాలునే
స్త్రీ : కంటికి కనబడితే కాటేసే పిల్లోడా
ఒంటిగ వుండనీయరా వన్నెల చిన్నోడా
నీ పోజులింక చాలించి పోవోయ్ బుల్లోడా

పురు : కన్నుబుస్సుల సోమరిపిల్ల కోపమేలను
నీ చూపులేను వయసు సొగసు వన్నెలబోను

స్త్రీ : వయసు కన్నె కంటబడితె వెంటబడుదువు
ఏల వలపులను వొలకబోసి ఆశపెడుదువు ॥నీ॥
పూవు పూవు మీదవాలు తుమ్మెదలాగు
చేరి మోసగించె మీ మగాళ్ల జిత్తులు తెలుసు

పురు : చదువునేర్చిన జాణవు నీవని వలచి వచ్చానే
నా నిర్మలమైన మదిలో నిన్నే నిలుపుకొన్నానే ॥నా॥
కట్టెద మెడలో తాళిబొట్టును ముద్దులమూట
నన్ను కనికరించి ఏలుకొనవె వెన్నెలబాట
బలే బలే

స్త్రీ : తొందర వందర సొగదు ముందు దూరముండవోయ్
అందని పండుకై నీవాశపడక దారిపట్టవోయ్.

పాట 6 పాడినవారు : జిక్కి, జానకి & కోరస్

నేడు మన కానందమైన పర్వము – మెట్టి
నింటమెరిసె చిట్టిబాబు పుట్టినదినము ॥నేడు॥
సింగారము బుగ్గలపై చిందులాడగ
తొంగిచూసెడి జాబిల్లితో దోబూచులాడగ ॥నేడు॥
నీదు మోము చూచినచో వేదనతీరు
నీ చిరునవ్వుకు వెన్నెలలు సిగ్గుపొందును
అడుగులేస్తు పడుతు లేస్తు ఆడుకుంటాడు
కమ్మని తెలుగుపాట భక్తితోడ పాడుకుంటాడు ॥నేడు॥

మన బాపూజీ అడుగులకు మడుగులొత్తరా
ఈ విశ్వప్రజకు సదా నీవు శాంతికూర్చరా
బుద్ధునివలె జీవితగతి తెలుసుకొమ్మురా
ఇక దేనికైన భయపడక అడుగువేయరా ॥నేడు॥
బడిలో నిన్నుచూచి ఎవరిబాబనగా
నే ముచ్చటైన ఆంధ్రమాత ముద్దుబిడ్డ ననరా
తండ్రిపేరు నిలుపగను ముందునిలువరా
ఈ నాయకుని బిడ్డవై దీవనగొనరా ॥నేడు॥

పాట 7 పాడినవారు : పి. లీల

కన్నతండ్రి హృదిలో నేడు
కోపమేలరా – తనయా – కోపమేలరా
కుంటితల్లి నేడు చేసిన
పాపమేదిరా – బాబూ – పాపమేదిరా ॥కన్న॥
కుంటిభార్య నేడు చేసిన
పాపమేదిరా – అయ్యా – పాపమేదిరా
కావుమంటు వచ్చువారికి
కరుణమూర్తిరా – వారే ధర్మరాజురా
అట్టి తండ్రిబాధ కారణాల
అడిగిచూడరా – నీవే తెలిసికొమ్మురా ॥కన్న॥
కాలులేని బేలననుచూ – కనికరించిరీ– ఎంతో ఆదరించిరీ
నేడు తననెమరచు క్రోధంతోడ
కోపగించిరీ – నేడు ఎన్నో మాటలన్నారురా ॥కన్న॥
ప్రజలకు కోపమొచ్చిన ప్రభువుకే చెప్పేరూ

మీ తండ్రికే కోపంరాగా ఎవరితో చెప్పేనూ
నే నీకడ పలికేనూ - అడిగచూడరా
కుంటిభార్య నేడు చేసిన నేరమేదిరా -
నాన్నా - అడిగిచూడరా - అయ్యా నేరమేదిరా ॥కన్న॥

పాట 8 పాడినవారు: ఘంటసాల & కోరస్

కలతలు మరచి కష్టం చేద్దాం - కపటము కల్లలు వదలండి
మరి పదవులు విడిచి - పంతంపట్టి దేశోన్నతికై అడుగేసీ ॥కల॥
అమృత హృదయులు మంచి గుణాఢ్యులు
ప్రేమ ధనాఢ్యులు మంచి గుణాఢ్యులు
దమ్మిడి యిచ్చిననూ పదివేలగునది - ఈ
పదవులకంటె ఇలలో మించునహా
స్వార్ధములేని శ్రమజీవులకై త్యాగము చేయండి
జగతి స్వార్ధమానవుల మాటలునమ్మిచు ధర్మము విడకండి ॥కల॥
చట్టం శాస్త్రం దారులుతప్పిన సత్యము విడకండి
ఉన్నత పదవులు చదువులు మారిపోయినా - మంచిని మరువకుడీ
పెట్టెలనిండా దాచిన డబ్బులు పేరాసకొరకేగా
అటు తిండికి లేకా తికమకలయ్యే దీనుల కనలేరా ॥కల॥
ఐకమత్యముతో అందరువుంటె పల్లెలు పట్నాలేరా
స్వశక్తితోడ ముందడుగేసిన సంస్థలె బలపడురా
ఒక్కొక్క యిటుకను పేర్చికట్టిన ఉన్నత భవనంబౌరా
ఉదారత్వము వున్నవాడే మానవుడేయౌరా
నేటి పూరిగుడిసెలన్నీ - రేపే మేడలై నిల్చురా ॥కల॥

—: న టీ న టు లు :—

నటశేఖర శివాజీ గణేశన్ , ఎస్. వి. రంగారావు

నాగయ్య , బాలయ్య , టి. ఆర్. రామచంద్రన్

సావిత్రి , సుందరీబాయి , శాంతి మొ॥వారు నటించిరి.

ప్లేబాక్ : ఘంటసాల, పిఠాపురం, రామవ్రులు, సుశీల,
లీల, జిక్కి, జానకి, రాణి తదితరులు.

—: టెక్నీషియన్లు :—

కథ	...	ఆచార్య ఆత్రేయ
మాటలు	...	మహారథి
పాటలు	...	ఎ. వేణుగోపాల్
సంగీతం	...	ఘంటసాల
ఛాయాగ్రహణం	...	బి. రామస్వామి
శబ్దగ్రహణం	...	ఏ. శివరాం (వాహినీ), తిరునారాయణ (జయంతి)
ఎడిటింగ్	...	బి. కందస్వామి
పబ్లిసిటీ	...	స్టూడియో శర్మ T V S
అడ్వర్టైజుమెంటు	...	రేవతి అడ్వర్టైజర్స్
స్టూడియో	...	వాహినీ, జయంతి, నెప్ట్యూన్
లేబరేటరీ	...	విజయా లేబరేటరీ

దర్శకుడు : ఆదుర్తి సుబ్బారావు

నిర్మాత : కొడాలి అచ్యుతవర్ధన్ రావు

రిలీజ్ :- వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్